

మాడుగులు గ్రామ నివాసు లగు

శ్యాడీ చిరంజీవోద్యప నామక సన్యాసి నారాయణ గారిచే

రచియింపంబడి

నియు, సనేమిర నాటకాది గ్రంథ కర్తయుం దత్పుత్రిక సోదరుండు నగు

వేంకటశాస్త్రిచేఁ బ్రకటింపంబడియె.



మొదటి కూర్పు 2000 లు.

ముఖాసాదారులు, మదనసేనాహిని నాటకకర్తలు నగునట్టి

శ్రీ బాహుబలేంద్రుని సింహాద్రి రాయ బాబుగారి వలన

శ్రీ సారంగ ఆయుర్వేదీయ ముద్రాలయమునందు ముద్రింపంబడియె

కాకినాడ.

1924

 (వెల రూ 0—1—6

పీఠిక.

ఆర్క విపరుండు జననీజనకుల కతిప్రేమాస్పదులగు చంద్రాంబ,
యను పుత్రికాద్వయ ముద్భవించిన పిమ్మట నాకును నాకన్నఁ బెద్దయగు శ్రీ
నారాయణకును జ్యేష్ఠుండై 1879 వ సం॥న జనించి సకలసుగుణగణ గరిష్ఠుం
డై బాల్యము నతిక్రమించి లక్ష్మీదేవియను సర్ధాంగినిబడసి 1901 వసం॥న బ
ట్టాభిరామశాస్త్రి యను సుపుత్రునిఁగని తనకిరువదియైదు వత్సరముల ప్రాయ
మునఁ దండ్రిగారివద్దఁ జదివెడిపాఠకులఁ గాంచి యీర్ష్యవహించి స్వజాతీ
యుఁ డొకని సహపాఠకునిఁగాఁ జేరఁదీసుకొని తదేకధ్యానంబుగా నాటినుండి స్వ
తండ్రిగారివద్దనే వలయు గ్రంథంబులఁజదివికవితాసమర్థతఁ గలిగి ప్రప్రథమం
బిష్టదేవతాస్తవంబుకన్న నన్యంబప్రస్తుతముగా భావించి 1905 వసం॥న నీశతక
ము రచియించి మఱియుననేక విషయములనుగూర్చి చాటువులనువిరచించి యి
కెన్నియో రచింపంబూని కుమారుని గర్భాష్టమవర్షంబున నుపనయన విధిఁ నె
రవేర్చి యనుకూలవతియగు నిజధర్మపత్ని సురలోకముం జేరుట కొంతయువంతనొం
దిపుడఁ జంద్రాంబ, స్వర్ణాంబలను కన్యాద్వయమును బరిణయంబై తదల్పకాలగు
నమున్నందఱిని దుఃఖార్ణవంబునఁద్రోసి తాఁగీర్తిశేషుండగునంతఁ దత్పుత్రుఁడు
సుగుణవతియగు కన్యామణిని బెండ్లాడి మాతాపితృ ఋణంబు నల్పకాలంబున
దీర్చుకొని తనపదునాలుగవ యేఁడునకుఁదాతగారివల్ల విద్యనభ్యసించి కవితాప్ర
వేశమును గలుగఁజేసుకొని నిజపత్నీప్రభృతుల దుఃఖాగ్నిం ద్రోసి 1915 వసం॥న
దాఁగూడ జననీజనకులవద్దకేఁగెను. మఱికొంతలోనాద్వితీయసోదరియు 1918
వసం॥న నాతండ్రిగారును మమ్ములవిడిచి స్వర్గస్థులయిరి, తద్దుఃఖంబుభరింపలేని-వ
దంబున నాద్వితీయ సోదరుండును 1920 వ సం॥న వారిచేజేరెను.

ఓహో! దైవవిధికి శబ్దార్థములుగూడ మారుచున్నవో యనునట్లు చిరంజీవి
సంజీవియనెడి నా భ్రాతృద్వయోపనామక పూర్ణార్థంబులుగూడ వ్యర్థంబులయి
వారాయల్పకాలములోనే సురపురింజేరి జ్యేష్ఠసోదరినినన్ను మిక్కిలి చిక్కుతయగు
నాద్వితీయభ్రాతృపుత్ర, కళత్రములను నాజనని సహితముగాదుఃఖజలధిమగ్నులఁ
గావించిన నేఁటికాదుఃఖమును మరచి భ్రాతృభక్తిచేఁ బ్రేరేపింపంబడిన నేనీశత
కమును యథాశక్తిశోధనతో ముద్రింపించితిఁగాన దన్నామంబులీరూపకముగా
నార్యగృహంబుల నాచంద్రార్కముగా నుండఁ బ్రార్థించువాఁడను.

15—5—1924, }
సూతము కాకినాడ. }

త్యాడీ వేంకటశాస్త్రి,
అష్టావధా



శ్రీ జ గ న్నా థా య న మః.

జగదీశ శతకము



శ్రీమహిళా హృదయాంభోరుహ చంచద్భృంగా! కామ్య ♦ పత్త్రప్రియ! నే
ప్రేమన్ బ్రోవుము శతకము నేపంబుల నొసంగుచుంటి ♦ శ్రీజగదీశా॥

క॥ వాహింభూతాళునకున్ బాహాంకుశ పాశముఖ్య ♦ భరితునకును దా
సోహంబని జేతు శతకము శ్రీహృచ్చోరా! ముకుంద ♦ శ్రీజగదీశా॥

క॥ అంచితమై దనరారు వి రంచిశతకములను హాస్య ♦ పద్యంబుల దీ
పించంగ వెలయుచు నున్న వి రించిసతికి నతులం జేతు ♦ శ్రీజగదీశా॥

క॥ గురుండును జనకుండు నీవెరా! కరుణాకర సర్వాభిరామ ♦ కవివర్యానకేం
గరమొప్పంగ శతకమును సే సిరపిం నొసంగెదను గొనుము ♦ శ్రీజగదీశా॥

క॥ గోపీజన హృచ్చోరా! పాపవిహాన ఘనకుఠార ♦ పటురణశూరా!
నీపాదసేవ జేసెద శ్రీపతి! నను బ్రోవుమయ్య ♦ శ్రీజగదీశా॥

క॥ శ్రీయుహిత కందశతకము కామితసత్ఫలద! నీకుం ♦ గానుకనివ్వం
గామదిని నిశ్చయించితి నేనెంబుగం గొనుముదీని ♦ శ్రీజగదీశా॥

క॥ ఆశాపతి తతివినుతా! కాశాధిప శయన! కలుష ♦ కానన దహనా!
నాశీకృత రిపుసంఘా! శ్రీశా! నుతమానివార ♦ శ్రీజగదీశా॥

క॥ నీలాంబుద నిభ దేహా! పాలితవర దివిజ! సర్వ ♦ పాపవిదూరా!
లీలామానుష విగ్రహ! శీలాధిక! గుణగణాఢ్య ♦ శ్రీజగదీశా॥

క॥ కంధరవను వరగాత్రా! బంధురిపు మిత్ర! భాస్క ♦ రాబ్జనేత్రా!
సింధుర పుంగవ రక్షక! సింధుజ హృదయాబ్జభృంగ ♦ శ్రీజగదీశా॥

క॥ మందరధర! మునివందిత! సుందర పాదాంబుజాత ♦ సుత్రామనుతా!
కందర్పజనక! బ్రోవుము చిందము చేబూనినట్టి ♦ శ్రీజగదీశా॥

క॥ సంగరజిత రిపుసంఘా! యంగజగురు! కంసహరణ ♦ యంబుధిశయనా!
భృంగనిభ చికురశౌరీ! లింగసఖ! సురాదివినుత ♦ శ్రీజగదీశా॥

జగదీశ శతకము

పేలాపలు మాటలు, నీ పాలంబడి నీదుపాద ♦ పద్మము లెపుడున్
జాలంగఁ గొల్తును గావు, కుచేలాదర! సుగుణజాల ♦ శ్రీజగదీశా॥ 40
భారమునీదే యంచును నేరములను గావుమంచు ♦ నిరతము వేఁడన్
గారణమేమో కానవు? చేరంగాఁ గని వేగ ♦ శ్రీజగదీశా॥ 41
భాషలిఁ కేలా? నా దోషములను జేసినాఁడ ♦ దొలఁగింపుచు సం
తోషిగ నేలుము నన్నో శేషశయన! పద్మనయన ♦ శ్రీజగదీశా॥ 42
క॥ తాపత్రయ ధ్వంబుల్ భావమున న్నిలుపఁదగిన ♦ ప్రజ్ఞ నొసఁగినన్
గావుము వేగమె నుతస త్సనకజన కల్పభూజ ♦ శ్రీజగదీశా॥ 43
క॥ కోవిదజన నుతపాదా! భూవర! జగదీశ! ♦ పుణ్యచరిత్రా!
పావక సమతేజా! దేవా! సేవకమందార! గావు ♦ శ్రీజగదీశా॥ 44
క॥ సింధునిషంగ ప్రియసఖ; బంధురబల కంసముఖసు ♦ పర్వాపహారా!
గంధవహ తనుజవినుతా! సింధుర రక్షకా ♦ శ్రీజగదీశా॥
క॥ ఘాతిత దుష్టవ్రాతా! నా పాతకములఁ బాపి కరముఁ ♦ బాలింపక నీ
ఖ్యాతికి సన్నర్థతయే! సీతాధవ! సురగణేశ ♦ శ్రీజగదీశా॥ 46
క॥ ధ్యాతా! సదమల గుణసం ఘాతా! పూతా! విలాస ♦ కరుణోపేతా!
నీతవని నిన్ను సన్నుతి శ్రీ సరోజినీనాథ! గావు ♦ శ్రీజగదీశా॥ 47
క॥ మురహారి! భవహర! [illegible] దండితకుజనా!
పురహరసఖ! [illegible] శ్రీజగదీశా॥ 48
క॥ శ్రీకాంతాప్రియ! శ్రీకాంతాద్యదిదేవ ♦ సేవితచరణా!
శ్రీకాంతివిజిత భాస్కర! శ్రీకాంతుఁడ నొసఁగ గావు ♦ శ్రీజగదీశా॥ 49
క॥ పతిభక్తి లేని వనితయు శ్రుతిహీనత నొప్పు భూసు ♦ రుండును వరభూ
పతిలేని యట్టి రాష్ట్రము శ్రీనింద్యం బగు మరుండు ♦ శ్రీజగదీశా॥ 50
క॥ దీపంబులేని గృహము, నీ కాపని లేనట్టి రాత్రి ♦ సంగరమునబల్
కోపంబులేని శూరుఁడు శ్రీపాల! శోభఁగనునె ♦ శ్రీజగదీశా॥ 51
క॥ హాటకము లేనిపేటిక కాటుక లేనట్టి బోటి ♦ [illegible]యున్
నీటుఁగల లిపిని మొసర్చని చీటియుఁ గన వేడుకగునె ♦ శ్రీజగదీశా॥ 52
క్షమలేని తపము మేల్వు! ప్రేమలేక రామె భూషణములు ♦ ధరియించుటయున్
[illegible]మిలేని రతియు [illegible] లిమిఁ జేయునె యెంచిచూడ ♦ శ్రీజగదీశా॥ 53

జగదీశ శతకము

జితంబివ్వని కొలువును। మాతృక లేనట్టి శిశువు ♦ మహిఁ బ్రతుకుటయున్
పాతకి యధిపతియైనను। జేతోముదమొసఁగ దెప్డు ♦ శ్రీజగదీశా॥ 54

నీనామోచ్చారణచే। నానావిధ దోషములును ♦ నాశనమౌటన్
గానరు మతిహీనులు మఱి। లీనులమని గర్వమంది ♦ శ్రీజగదీశా॥ 55

మణులనుగూర్పని కనకముఁ। కనకంబునఁ గూర్పనట్టి ♦ ఘనమణిగణమున్
మనమున కింపొదవవుగద। చెనఁటుల గర్వంబడంచు ♦ శ్రీజగదీశా॥ 56

మతిసహాన శూన్యపండిత। తతి గర్వపురాజసమితి ♦ దలఁప సభోఘుల్
నుతిగనని జన్మలౌచును। క్షితికెంతయు బరువుగారె ♦ శ్రీజగదీశా॥ 57

కులధర్మము దిగనాడుచు। ఖలజాతులఁ గూడినీచ ♦ కార్యములందున్
మెలఁగెడి తుచ్ఛులఁ జూడ ని। శ్చలస్థానంబునగును ♦ శ్రీజగదీశా॥ 58

ధనలోభాత్మత దుర్గుణు। లనుజేరి చిరాప్తబంధు ♦ లనుజెడి ధనికిన్
వినయ విహీనతఁ దిరిగెడి। చెనఁటులు శిక్షింపనీవ ♦ శ్రీజగదీశా॥ 59

దురితోపేత గుణంబులఁ। బరకాంతలఁ బొందునట్టి ♦ పాపులతీరుఁచుల్
పరపురుషు లందుఁ దిరుగక। చిరకీర్తిని బొందఁగలరె ♦ శ్రీజగదీశా॥ 60

రసికజన సంభాషణ। మరసిన జనులందుఁగవిత ♦ మగుచుఁగ మహిపై
నరసిక సుందర సమమౌ। చిరకీర్తినిఁ బాపుఁగాదె ♦ శ్రీజగదీశా॥ 61

నీసామర్థ్యము దెలియఁగ। నా నాంబుజశివునకుఁ దప్ప ♦ నలువకును దెలియున్
దాసీకృత భూతేశా! శ్రీసతియుత! గావుమన్ను ♦ శ్రీజగదీశా॥ 62

నీరంబు లేని కూపము। నీరజములు లేని కొలను ♦ నెఱి లేని కుటిల్
సారము జెందవు ధృతాన్యా! సిరోద్భ్రాగజ! ముకుంద ♦ శ్రీజగదీశా॥ 63

దాతలు లేని పురంబును। నీతిరహితుఁడైన జనుఁడు ♦ నీచప్రభునియున్
ఖ్యాతింబొందక యుండును। జేతోజాతారిమిత్ర ♦ శ్రీజగదీశా॥ 64

పంటని కేదారంబును। భంటనమునఁ బారిపోవు ♦ భటులును భువిపై
నుండిన నిష్ఫలమౌఁగద। చెంటంబడు రిపులఁగల్గు ♦ శ్రీజగదీశా॥ 65

శ్రితపోషా! విజితాక్షా! యతిరక్షా! నిఖిలదుష్ట ♦ నాటవివహనా!
మితభాషా! వశవేషా! భృతతోషా! రత్నభూష ♦ శ్రీజగదీశా॥

శ్రీరమణీ యుతవక్షా! భూరమణీరమణ! సర్వ ♦ భూతహిత సతా!
గారాముగ ననువేగమె। చేరఁదిగిచి గావుమయ్య ♦ శ్రీజగదీశా॥

జగదీశ శతకము

క॥ ంచన్మంజైన కటాక్షం। బుంచుచు నన్నుఁ జేరదీసి ♦ రోమాటకును వీ
క్షించినఁ గనఁబడరిఁక ర। క్షించనుధర నీవెదిక్కు ♦ శ్రీజగదీశా॥

నీవాఁడ ననుచు నన్నుం। గావుమనుచు వేఁడుకొంటి ♦ కలుషాపహరా
గావంగదె రక్షితసు। గ్రీవా! నను వేగ దయను ♦ శ్రీజగదీశా॥

భూవలయాధీశా! నే। నీవలనఁ దరించిచాల ♦ నెగడఁగ నుంటిన్
గావఁగఁ బూనుము హీనని। సేవల మాత్రంబు జేతు ♦ శ్రీజగదీశా॥

క॥ స్తుతితము నీ పాదంబులు। మతినిడి నేవేఁడుకొందుఁగ ♦ మాధీశా! మా।
పతిపగుటె నెఱుఁగుదు నక్ష గాం। క్షితములఁ జేకూర్చిగావు ♦ శ్రీజగదీశా॥

క॥ సన్నుతచరితా! నీపద। సన్నుతులను జేయుచుండుఁగ ♦ సంతతదయనా
విన్నపముల విని చెప్పుము। చెన్నుగ నీకరికి వేగ ♦ శ్రీజగదీశా॥

క॥ ప్రేమరవంతయు నాపై। రా, మసలుచుఁ జాలఁ గావ ♦ రావిదితగునా?
కామజనక! వరదా! శా। ఖేశా! మదభీష్టములఁ దీర్ప ♦ శ్రీజగదీశా॥

క॥ బాగుగ నినుసేవించుట। నేఁగానను నన్నుఁ గావ ♦ నేర్పర నయ్యుఁ బ్రో
వేగము గావను తగునా? శ్రీగరుడధ్వజ! మురారి ♦ శ్రీజగదీశా॥

క॥ ఘాతుకజన హారణా! నా। పాతకములఁ బాపి నన్ను ♦ బహుకృపతో రక్షన్
గాతువటంచును వేఁడితి। శ్రీతరుణీలోలచిత్త ♦ శ్రీజగదీశా॥

క॥ నీతుల్యమైన దైవము। నాతుల్యంబైన పాపి ♦ నరసఖ! లేరీ
చాతుర్దశ భువనంబుల, ప్రేతాంతఃకరణ హరణ ♦ శ్రీజగదీశా॥

క॥ నయముగఁ గావుము నన్నో, భయహర! కృష్ణా! ముకుంద ♦ పావనచరిత్రా
నయవేద్య! సవ్యసాచి, ప్రియకర! కరుణాసముద్ర ♦ శ్రీజగదీశా॥

క॥ రాజసమ యశోవర! స, ద్రాజానన! భక్తవరద ♦ రాజితకాంతీ!
గోజనుత చరిత! సన్నీ, రజాతదళాక్ష! గావు ♦ శ్రీజగదీశా॥

క॥ నీశరణఁ జెందకున్నను, మేశసఖా! గాచువార ♦ లేరెభువి ల
క్ష్మీశా! గావుము వారధా, త్రీశతయజ్ఞాదిసేవ్య ♦ శ్రీజగదీశా॥

క॥ అక్షయరూపా! సత్కృప, వీక్షిత భక్తౌఘ! వరవ ♦ వీధ్వజ! సితప
ద్మాక్షా! నతవత్సా! బహు, శిక్షితరిపులోక! బ్రోవు ♦ శ్రీజగదీశా॥

క॥ దుష్టాపరాధిని గావుము నను, నెమ్మెంచక నీదుచరణ ♦ నీరజవిలస
న్మహిమెఱుఁగని మూఢులఁ బక్షిపతిధ్వజ! గావలేదె ♦ శ్రీజగదీశా॥

జగదీశ శతకము

శ్రీకరశర రిపుహరణా! పాకారి నుతాత్మ పాద ♦ పంకజ విలసత్
కాకుస్థ కులజ! నరద, ర్వీశ్వర కాత్యాయన! గావు ♦ శ్రీజగదీశా॥
శ్రీకామినీ మనోహర! పాకారినుత ప్రభావ ♦ భవభయహార! దా
సీకృత పత్నీకృత గా, రీకాంతా! నన్నుఁగావు ♦ శ్రీజగదీశా॥
మిత్రునిగ వానరునిఁగొని, శత్రుఁడు రావణుని వేగ ♦ సాధించితివా
సుత్రామ వినుత! రఘువర! చిత్రముగద నీదుచర్య ♦ శ్రీజగదీశా॥
పతితుఁ ప్రోచుటఁగద నీ, కతులితనుగు పతితపావ ♦ నాఖ్య జెలంగెన్
తివిశ్రుత తాటకీయుగ హా, సితసితనీరజ! ముకుంద ♦ శ్రీజగదీశా॥
శ్రీకమల జాండగర్భా! శ్రీకలిత సువక్ష! వైరి ♦ శిక్షణదక్షా!
చేకొనిగావుము నన్నుఁజ, క్రీ! కరిరాడ్రక్ష! వరద ♦ శ్రీజగదీశా॥
సోమకుఁడు నిగమములు గొన, నామనుజాశనునిఁజంపి ♦ యావేదంబుల్
శ్రీమీనమూర్తి వైచును, క్షేమంబుగ నజునికీవె ♦ శ్రీజగదీశా॥
భీకరు లసురులు సురలును, బాగ్రశట మందరముతోడ ♦ వనధిని దరువన్
జేకొని దానిఁ వహించిన, శ్రీకూర్మము నీవెకావె ♦ శ్రీజగదీశా॥
కాంచన నేత్రుఁడు భూమిని, గొంచుఁజనన్ గిటిగ వానిఁ ♦ గూలిచి యి
వృంచవె యొప్పటివలె నీ, రేజాయత నేత్రయుగళ ♦ శ్రీజగదీశా॥
వరసుతుఁ బ్రహ్లాదుని ము, ష్కరుఁడయి హింసించు హేమ ♦ కసిపునిద్రుం
వరబాలునిఁ గావను నీ, స్థిర నరసింహాంశ వైతి ♦ శ్రీజగదీశా॥
ఆరయ నడుగులు మూఁడో, ధారుణి బలినడుగుకొనఁగఁ ♦ దగవటుఁడవై
వేరిబలి న్నట్టిసునా, శీసునకిచ్చితివి జగము ♦ శ్రీజగదీశా॥
ారత శత్రులఁ దునుముచు, ధారుణిఁ దనరితివి మిగులఁ ♦ దనుజిత శర
్వరా! శ్రీకృష్ణాగ్రజ! శిరియుస న్నుడువఁబడెడి ♦ శ్రీజగదీశా॥
ామి ముయ్యేడుమారులు, భూమీశులఁ దునిమి రుధిర ♦ పుందర్పణల
మంబుగఁ బితృతృప్తి, శ్రీమీఱిన పరశురామ ♦ శ్రీజగదీశా॥
ోరిన దశరథరాజుకు, గార [illegible] సుతుండవగుచుఁ ♦ గడు దర్పమునన్
ారుణి రావణుఁదునిమిన, [illegible] ముఁడ వీవుగాదె ♦ శ్రీజగదీశా॥
ద్దనఁ బురత్రయాసురు, [illegible] ద్దియుల పతివ్రతాత్వ ♦ ములఁ జెరచినయ్యా!

జగదీశ శతకము

క॥ పతితుల౯ బునుముటకై తా, నతిదారుణ ఖడ్గమూని ♦ యశ్వముపై సు
స్థితుఁడై జనియెడు కలికా, కృతిఁబూనిన దేవదేవ ♦ శ్రీజగదీశా॥

క॥ ఆశాపాశము తెల్లను, నాశముగాఁ గోసివేగ ♦ ననుదయతోడ౯
మేశా! రక్షింపుము, ధా, త్రీశంకరముఖ్యనుత్య ♦ శ్రీజగదీశా॥

క॥ నారాయణ! దామోదర! శారదపారద శశాంక ♦ సన్నిభకీర్తీ!
ఘోరారిహరణ హాతవా, లీ! రాఘవ! గావు వేగ ♦ శ్రీజగదీశా॥

క॥ కుతుకముతో డుతి నినునా, మతిలోఁ దలఁచుటయెగాని ♦ మఱియేమో౯
సతతముఁ గావుమనఘునా, శ్రితపక్షా! పంకజాక్ష ♦ శ్రీజగదీశా॥

క॥ అద్వైతు లెపుడు నినుపా, ణిద్వయములు మోడ్చిగొల్చ ♦ నిరతంబును
తద్వంద్వంబులు గిరులుస, రిద్వరములు నీవెయంచు ♦ శ్రీజగదీశా॥

క॥ ఎంతనిను సన్నుతించినఁ బంతమ? నాపైనినీకుఁ ♦ బరమాత్మ! హరే!
కంతుజనక! నీమనమునఁ। జింతింపవె యించుకంత ♦ శ్రీజగదీశా॥

క॥ నాదంట విడువకంటి౯, గాదంటి౯ గావకున్నఁ ♦ గడుభ్రామికమున్
బోదంటి నితరగతి యిఁక, లేదంటి౯ గావుమంటి ♦ శ్రీజగదీశా॥

క॥ కుండలకాంతి విరాజిత, గండస్థల! పండితప్ర ♦ కాండాదర! నీ,
దండను సన్నిడి గావవె, రెండవదైవంబు నెఱుఁగ ♦ శ్రీజగదీశా॥

క॥ రవ్వలు సేయకవిడనో, మవ్వపు సౌవర్ణచేల ♦ మర్యాదగన౯
జివ్వునఁ గావకయున్నం, జివ్వన రక్షించునెవరు! ♦ శ్రీజగదీశా॥

క॥ క్షితి శాండిల్యసగోత్రుం, డతులిత పట్టాభిరామ ♦ హర్యక్షుఁడుద
త్సతిసీతమ యందురువా, రితనయులం దగ్రజుండ ♦ శ్రీజగదీశా॥

క॥ శాండిల్యవంశ కమలా, ర్కుండగు పట్టాభిరామ ♦ కోవిదుభోగా
ఖండలుఁడగు మజ్జనకుని, రెండవ నిన్నుఁగాఁ దలంతు ♦ శ్రీజగదీశా॥

క॥ భావమున నీపదంబులు, నేవీడక నిల్పి శతక ♦ మిది జేసితిఁగో
మ్మోపనజ సునయన! చిరం, జీవియనెడు పేరువాఁడ ♦ శ్రీజగదీశా॥

క॥ పొందుగ వరవిద్వత్కవి, మందిరముల శతకమబ్జ ♦ మార్తాండముగా
నందాత్మ! యుండఁగాఁబూ, ర్తిందయఁగలిగి జేయు ♦ శ్రీజగదీశా॥

సమాప్తము

